జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 21 | జూన్ | 2026 • పేజీలు : 5

## అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి
- 24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో కంట్రోల్ రూమ్ సేవలు
- అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలి
- భారీ వర్షాలు, ఇతర అత్య వసర పరిస్థితులపై తక్షణ స్పందన



2 లో...



## చింతకాని మండలంలో జరిగే సీఎం సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్

**చింతకాని జూన్ 20 ప్రజాజ్యోతి :** మూడురోజుల పాటు నిర్వహించే రైతు మేళా ను అన్నదాతలు సద్విని యోగం చేసుకోవాలి 150 స్టాల్స్ ద్వారా ఆధునిక సాంకేతికతను అంది పుచ్చుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు మధిర నియోజకవ ర్గంలో రైతు మేళా, ముఖ్యమంత్రి పర్య టన ఏర్పాట్ల పై సంబంధిత అధికారు లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ చింత కాని మండలంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో రైతుమేళా నిర్వహించను న్నట్లు, అట్టి రైతు మేళా లో ఈ నెల 30 న ముఖ్యమంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నే సభ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో మూడురోజుల పాటు నిర్వ హించే రైతు మేళా, ముఖ్యమంత్రి పర్య టనకు ఏర్పాట్ల పై సంబంధిత అధికా రులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రైతు మేళా విజయవంతానికి పక డ్బందీ ప్రణాళిక, సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కార్యచ రణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివా కర టిఎస్ మాట్లాడుతూ ఈనెల 28, 29, 30 తేదీల్లో మధిర నియోజక వర్గం చింతకాని మండలంలో రైతు మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 150 స్టాల్స్ ఏర్పాటు చేసే ఈమేళాకు జిల్లా నుండి రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చు కుని వ్యవసాయాన్ని పండుగలా మార్చుకోవాలని, ఈ అవకాశాన్ని అన్న దాతలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. శాస్త్రవేత్తలు

మిగతా 2 లో...

## అభివృద్ధి చూసి ఓర్వలేరా.. ఇస్తే మంచి సలహా ఇవ్వండి

- ఎమ్మెల్యే రాగమయి
- రూ..660 కోట్లతో రొయ్యల ప్రాసెసింగ్ ప్రాజెక్ట్
- 10 సంవత్సరాలు మూతబడిన ప్రాజెక్ట్ రీఓపెనింగ్ కాంగ్రెస్ పార్టీతోనే



**సత్తుపల్లి జూన్ 20 (ప్రజాజ్యోతి ):** బుగ్గపాడు ఫుడ్ పార్క్ భూ వివాదం పై అనే కమంది, అనేక రకాలుగా ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే వారందరికీ దీటుగా సమాధానం చెప్పేందుకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్థానిక క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావే శాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగా ఫుడ్ పార్క్ విషయంలో ఎవరికీ తోచినట్టు వారు ఇష్టానుసారంగా మాట్లాడు తున్నారని, గ్రామాల్లో ఉండే ప్రజలకు ఉపాధి కలుగుతుందనే ఉద్దేశంతో గత పది సంవత్సరాల నుంచి మూతబడ్డ,మూలనబడ్డ ప్రాజెక్టు ను మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరావు వారి సహాయ, సహకారాలతో ఫుడ్ పార్క్ యదాస్థితికి తీసుకువచ్చేందుకు రూ.. 660 కోట్ల రూపాయలతో రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు

మిగతా 2 లో...

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల వినూత్న నిరసన

- డిమాండ్ల పరిష్కారా నికి కృషి చేస్తానన్న ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జూన్20 (ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గత రెండు రోజులుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తున్న జర్నలిస్టులు మూడో రోజు శని వారం వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశానికి హాజ రైన జర్నలిస్టులు సమావేశ మంది రంలో కూర్చోకుండా నిల్చొని తమ నిరసనను తెలియజేశారు. ఈ సంద ర్భంగా జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన విలేక రులు, ప్రభుత్వం తమ పట్ల

మిగతా 2 లో...

## రైల్వే బోర్డు నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత మార్పు ఉండదు

- జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి. సదానందం
- తమ భూముల పై కోర్టుకి వెళ్తాం
- రైల్వే రింగుకు భూములు ఇచ్చిన బాధిత రైతులు
- స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బాధిత రైతులతో ప్రత్యేక సమావేశం



**బోనకల్ , జూన్ 20 (ప్రజాజ్యోతి ):** రైల్వే బోర్డు నుంచి నోటిఫికేషన్ వెలు వడిన తర్వాత ఎటువంటి మార్పులు, చేర్పులు ఉండవని జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి సదానందం స్పష్టం చేశారు. మండల పరిధిలోని మోటమర్రి రైల్వే స్టేషన్ వద్ద రింగు కోసం రైల్వే అధికారులు భూముల సేకరణ ఇటీవల ప్రారంభించారు. మోటమర్రి రైల్వే స్టేషన్ వద్ద రింగు కోసం భూములు కోల్పోతున్న బాధిత రైతులతో స్థానిక తహసిల్దార్ కార్యా లయంలో

మిగతా 2 లో...

## అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలెక్టరేట్ లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్.రాంమూర్తి శనివారం తెలిపారు.జిల్లా కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో నిరంతరాయంగా పని చేస్తుందని అన్నారు. భారీ వర్షాలు,వరదలు,ప్రకృతి వైపరీత్యాలు,తదితర అత్యవసర పరిస్థితుల సమాచారాన్ని ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1077 లేదా మొబైల్ నంబర్ 9063211298 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి జిల్లాలో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలు, ఇతరాలపై కూడా ప్రజలు కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్, ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత శాఖలకు వెంటనే సమాచారం అందజేసి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్.రాంమూర్తి కోరారు.

## చింతకాని మండలంలో జరిగే సీఎం సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)
రైతు మేళాలో పాల్గొననున్నందున వారికి బస, రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా,పురందర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం,పిడి మెప్మా, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి,ఖమ్మం కార్యాలయంచే జారీచేయనైనది.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల వినూత్న నిరసన

(మొదటి పేజీ తరువాయి...)
అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వివరించారు. జర్నలిస్టుల ఆందోళనకు స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, జర్నలిస్టుల డిమాండ్లు న్యాయమైనవేనని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం సోమవారం జర్నలిస్టులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలుస్తానని హామీ ఇచ్చారు. అలాగే జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు తమ డిమాండ్ల సాధన వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీపై ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉన్నారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేరా.. ఇస్తే మంచి సలహా ఇవ్వండి...

(మొదటి పేజీ తరువాయి...)
దీపక్ నెక్స్ట్ జెన్ కంపెనీ ముందుకు రావడం వలన, ఈ కంపెనీ పెట్టడం వల్ల ఎంతోమందికి జీవనోపాధి కలుగుతుందని, ల్యాండ్ లూజర్స్ కి కచ్చితంగా ఉద్యోగాలు లభిస్తాయని ఉద్దేశం తోటి ప్రయత్నాలు జరుగుతుంటే,ఎవరి ఇష్టానుసారంగా వాళ్ళు మాట్లాడటం మతిభ్రమించిందని అన్నారు. మేము ఎప్పుడూ, ఏమి చేసినా పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తామని, చెత్త సలహాలు కాకుండా,మంచి సలహాలు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడితే వాటిని స్వీకరిస్తామని అన్నారు. రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ పెట్టడం వలన సుమారు 3000 మంది యువకులకు ఉపాధి కల్పించే అవకాశం ఉందని, అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఇష్టానుసారంగా మాట్లాడటం పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీమిరెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, చల్లగుండ్ల నరసింహారావు, కృష్ణయ్య, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రైల్వే బోర్డు నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత మార్పు ఉండదు

(మొదటి పేజీ తరువాయి...)
జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి సదానందం శనివారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల మోటమర్రి బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కు రైల్వే అధికారులు మొదట ప్రతిపాదించిన ప్రకారమే రింగు ఏర్పాటు చేయకుండా, దానిని మార్చుతున్నారని అలా కాకుండా మొదటిసారి సర్వే ప్రకారం రింగు ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర కు వినతి పత్రం అందజేశారు. దీంతో జిల్లా కలెక్టర్ బాధిత రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించిన మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి సదానందం వారితో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రైతులు మాట్లాడుతూ... ఆనాడు రైల్వే అధికారులు రెండు మూడు రకాల సర్వే నిర్వహించారన్నారు. అయితే మొదట సర్వే నిర్వహించిన ప్రకారం మోటమర్రి గ్రామానికి చెందిన రైతుల భూములు సుమారు 20 నుంచి 30 ఎకరాల భూమి మాత్రమే కోల్పోతున్నామని, కానీ రెండవసారి మార్చిన దాని ప్రకారం సుమారు 60 నుంచి 80 ఎకరాల వరకు తాము భూమి కోల్పోతున్నామని, మొదటి సర్వే ప్రకారమే రింగు ఏర్పాటు చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను కోరారు. మా అభిప్రాయాలకు భిన్నంగా వెళ్తే తాము కోర్టుకు వెళ్తామని రైతుల స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగానే మొదటిసారి లైన్ ను మార్చుతున్నారని ఆయన దృష్టికి బాధిత రైతులు తీసుకెళ్లారు.

**››› స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి సదానందం**

**మాట్లాడుతూ..**

రైల్వే అధికారుల ఒకసారి నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత దానిలో చేర్పులు, మార్పులు ఉండవని స్పష్టం చేశారు. ప్రస్తుతం రైల్వే అధికారులు ఎకరానికి 22 లక్షల చొప్పున చెల్లించనున్నారని తెలిపారు. అదేవిధంగా ఆ పొలంలో ఎటువంటి పంట ఉన్న ఇతర ఏ రకమైనవి ఉన్న వాటికి ఆధారంగా ధర ప్రకారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం మోటమర్రి భూమి విలువ సుమారు నాలుగున్నర లక్షల మాత్రమే ఉందని, ఒకవేళ రైతుల కోర్టుకు వెళితే ఆ ధరకు మూడు నుంచి నాలుగు రెట్లు రైల్వే బోర్డు కోర్టులో జమ చేస్తుందని స్పష్టం చేశారు. కోర్టు ప్రకారం అయితే భూమి ప్రస్తుతం ఉన్న విలువకే మూడు నాలుగు రెట్లు మాత్రమే చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు అంగీకరిస్తే మాత్రం ఎకరానికి రూ. 22 లక్షల వస్తాయని స్పష్టం చేశారు. రైతుల కోర్టుకు వెళితే దాని ప్రకారమే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం. అయితే ఇది ఇలా ఉండగా రింగు కోసం సుమారు 60 నుంచి 75 మంది రైతులు భూములు కోల్పోతుండగా ఇందులో సుమారు 40 నుంచి 50 మంది రైతులు తమ భూముల ఇవ్వటానికి ఇంతకుముందే అంగీకరించారు. ప్రస్తుతం 15 నుంచి 25 మంది రైతులు తమ భూములు ఇవ్వటానికి నిరాకరించారు. తాము కోర్టుకే వెళ్తామని బాధిత రైతులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు స్పష్టం చేసి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

- ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన చోరీ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయన్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. పోలీసుల విచారణలో గుత్తికొండ యశ్వంత్ (22) అనే నిందితుడు తన సహచరులతో కలిసి గంజాయి కొనుగోలు, వినియోగం కోసం మోటార్ సైకిళ్లను చోరీ చేసి ఒడిశాలో విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలలో మోటార్ సైకిళ్లను దొంగిలించి, వాటిని ఒడిశాలో విక్రయించి వచ్చిన డబ్బుతో గంజాయి కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు.శనివారం గొల్లగూడెం శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితుడు అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, చోరీ కేసులో తన ప్రమేయాన్ని అంగీకరించాడు.అతని వద్ద నుండి నలుపు రంగు రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయన్ మోటార్ సైకిల్ నెం. TG04 D 0126ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాలలో పార్కింగ్ చేయడంతో పాటు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## వాతావరణం లో విచిత్రమైన మార్పులు

- పగలంతా ఎండ సాయంత్రం వాన



**వేంసూరు జూన్ 20 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం లో వాతావరణం లో విచిత్రమైన మార్పులు ఉన్నాయి మే నెల మొత్తం అధిక వేడి వలన ప్రజలు ఇబ్బంది పడ్డారు జూన్ నెల మొదటి వారంలో వర్షం పలకరించి వేడి నుండి కొంత ఉపశమనం ఇచ్చింది వాతావరణం చల్లగా ఉండటంతో అందరు ఆనందం వ్యక్తం చేశారు రైతులు పొలాల బాట పట్టారు ఊహించని విధంగా మరల ఎండలు మొదలయ్యాయి పగలంతా అధిక ఉష్ణం రాత్రి పిడుగు లాంటి వర్షంతో వాతావరణం విచిత్రం గా మారింది శుక్రవారం ఉదయం అంతా ఎండలు రాత్రి ఉరుములు మెరుపులు భయంతో కూడిన వర్షం వచ్చింది అక్కడక్కడా చెట్లు విరిగి పడ్డాయి శుక్రవారం రాత్రి కొన్ని గ్రామాల్లో కరెంట్ కూడా లేదు జూన్ నెల వస్తున్న వాతావరణం విచిత్రం మారటంతో రైతులు ఆందోళనలో ఉన్నారు మొత్తానికి విచిత్రమైన వాతావరణం మండలం లో కొనసాగుతుంది.

## వివో కార్యాలయ భవన నిర్మాణ స్లాబ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు

**చింతకాని, జూన్ 20, ప్రజాజ్యోతి :** వందనం గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో కార్యాలయ భవనానికి స్లాబ్ పనులకు పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులను సర్పంచ్ నాగేశ్వరావు ప్రారంభించారు ఈ సందర్భంగా..సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వివో కార్యాలయ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, బ్యాంకు లింకేజీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలు, సంఘాల లెక్కల నిర్వహణ వంటి కార్యకలాపాలకు ఈ కార్యాలయం కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు ఈ భవనం కీలకంగా నిలుస్తుందని, మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ రఘు,గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశం

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఏ ఐ సి సి ఆదేశానుసారం టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు స్టూడెంట్ వాయిస్ పేరుతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ముఖ్యంగా నీట్ పేపర్ లీకేజి పై కేంద్రం ప్రభుత్వం బాధ్యతవహించాలని, లీకేజీ బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారి వల్ల లక్షల మంది విద్యార్థులు ఎన్నో కష్టనష్టాల కోర్చి పరీక్ష వ్రాసిన తర్వాత రద్దు కావటం వల్ల విద్యార్థులు ,విద్యార్థుల తల్లి దండ్రులు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురి అయ్యారని అన్నారు.అదేవిధంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణపై ఎన్నో అపోహలున్నాయి అని కేంద్ర (బి జె పి) ప్రభుత్వం కుటిల రాజకీయ చతురతకు నిదర్శనం అని అన్నారు.అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పదవీభాధ్యతలు స్వీకరించిన తర్వాత మన ఖమ్మం జిల్లాకు మొట్ట మొదటి సారి విచ్చేయు చున్న సందర్భంగా స్వాగతం పలుకుతూ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం 22-06-2026 న సాయంత్రం 3.00 గంటలకు సప్తపది ఫంక్షన్ హాల్ లో కలదు మన ప్రజా పాలన గావిస్తున్న ప్రభుత్వం మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని,భవిష్యత్ లో మహిళా శ్రేయస్సు కొరకు మరెన్నో సంక్షేమ పథకాలు చేపట్టనున్నారని అట్టి ప్రభుత్వాన్ని ఆశీర్వదినటానికి జిల్లా లోని నలుమూలల నుండి మహిళా కాంగ్రెస్ నాయకులు,ప్రస్తుత మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమమును జయప్రదం చేయాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.ఈ ప్రెస్ మీట్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మా5పాడుతూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం,బొడ్డు బొందయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు భానోత్ వినోద, రేఖా భార్గవి,సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## సి పి ఎస్ రద్దు పై ప్రభుత్వం మాట నిలుపుకోవాలి

- **జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి**

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో రెండోరోజు మండలంలో సభ్యత్వ మరియు జనరల్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టినట్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి, బాబురావు పేర్కొన్నారు. రెండవ రోజు మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం సత్యనారాయణపురం వెంకటాపురం జమలాపురం రేమిడిచర్ల ఎర్రుపాలెం తదితర గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటిన కూడా ఉద్యోగుల ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎన్నికలకు ముందు పి ఆర్ సి పెండింగ్ డి ఎ ల ను చెల్లిస్తామని సి పి ఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకోలేకపోవటం శోచనీయమని పేర్కొన్నారు. పి ఆర్ సి తక్షణమే ప్రకటించాలని పెండింగ్ డి ఏ లు విడుదల చేయాలని సి పి ఎస్ రద్దు పై ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు హెల్త్ కార్డు విధివిధానాలు ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జంగా గురునాథరెడ్డి జిల్లా బాధ్యులు ఎస్.సంగి రెడ్డి వి.నాగరాజు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి మదన్ మోహన్ రెడ్డి యమ్.బాబురావు మండల బాధ్యులు జి .చిన్నప్ప, యన్ లూఖ్య కె .రాఘవరావు, ఆర్.రామారావు, ఎ .రమేష్, ఎస్ కె రమేష్, డి గోపి కృష్ణ, వి అప్పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు, కంకర,మట్టి తోలే లారీలు పైన కప్పు లేకుంటే అడ్డుకుంటాం

- **సిపిఐ సీనియర్ నాయకులు బెజవాడ రవి**



**మధిర ప్రజా జ్యోతి** మధిర లో రహదారుల వెంట వెళ్లే ఇసుక, కంకర, మట్టి తొలకం దార్ల నిర్లక్ష్యం వలన రోడ్డు ప్రమాదాలు అనేకం జరుగుతున్నాయని ప్రమాదాలలో అనేక మంది, అంగవైకల్యం పొందినరాని, కొంతమంది తమ విలువైన ప్రాణాలు ప్రాణాలు కోల్పోయినారని, ఇటువంటి ప్రమాదాలకు ప్రధానంగా నిర్లక్ష్యంగా ఇసుక, కంకర, మట్టి తోలే వాహనాలు, వీరిని కట్టడి చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంవలన అనేకమంది ప్రమాదాల బారిన పడుతున్నారు ప్రాణాలు కోల్పోతున్నారు. మీ నిర్లక్ష్యం ఒక కుటుంబం తీవ్ర క్షోభకు గురివుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక, కంకర, మట్టి తోలే వాహనాలమీద పట్టాలు కప్పించే విధంగా, అలాగే వాహనాలకు నెంబరు ప్లేట్లు లేకుండా తిరగడాన్ని కట్టడిచేయకపోతే బాధిత ప్రజలను సమీకరించి సిపిఐ నాయకత్వంలో ఇటువంటి వాటిని అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి అధికారులను హెచ్చరించారు.

## కాంగ్రెస్ నాయకున్ని పరమర్శించిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**చింతకాని జూన్ 20ప్రజాజ్యోతి :**రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీతంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింగుల బిక్షమయ్యను పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్.ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ అబ్దుల్ నబి,చింతకాని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ మజీద్,కాంగ్రెస్ నాయకులు బయ్యన శుభాస్,కాటమనేని పుల్లయ్య,చేబ్రోలు అనసూర్యమ్మ,ఇందిరమ్మ కమిటీ మెంబెర్ కంపాటి వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ బూర ఏడుకొండలు,మణికల వెంకటేశ్వర్లు,షైక్ హుస్సేన్,బూర వీరబాబు, బూర బ్రహ్మం, యరగాని వెంకటేశ్వర్లు,నర్సింగుల వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాతోనే విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాది

- **మన బడి మన బాధ్యత కార్యక్రమం లో పాల్గొన్న పాతర్లపాడు గ్రామ సర్పంచ్**

**చింతకాని జూన్ 20 ప్రజాజ్యోతి :**జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల పాతర్లపాడు గ్రామంలో పేరెంట్స్ డే సందర్భంగా గ్రామ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసినారు.ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో రెండు జతల యూనిఫాంలు,స్కూల్ బ్యాగ్, బూట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం"ద్వారా పౌష్టికాహారం, వారానికి మూడు గుడ్లు,రాగి జావ,చిక్కీ అందిస్తున్నట్లు చెప్పారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి,నాణ్యమైన బోధన అందిస్తున్నామని గ్రామస్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాధపురం గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

- **ముఖ్యఅతిథిగా హాజరైన మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి**



**చింతకాని జూన్ 20 ప్రజాజ్యోతి :**ఎఐసీసీ రాష్ట్ర పిపిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మరియు జిల్లా అధ్యక్షులు నూత సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు గోపి యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని జగన్నాధపురం గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జోనల్ ఇన్చార్జి కూరపాటి కిషోర్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అనంతరం కిషోర్ మాట్లాడుతూ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లటం పార్టీ బలోపేతం,గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాల విస్తరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంపై నాయకులు చర్చించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను నాయకులు అభినందిస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ నాయకత్వంలో జగన్నాధపురం గ్రామంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.శాఖల వారీగా ఎన్నుకున్న వారి పేర్లు.జగన్నాధపురం గ్రామ శాఖ అధ్యక్షులు వజ్రాల వెంకటేశ్వర్లు.గ్రామ ఉపాధ్యక్షులు యరమాల ప్రసాద్.యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి నగేష్.బీసీ సెల్ అధ్యక్షుడు ఎరకాల వెంకటేష్ కిసాన్ సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లయ్య.సేవాదళ్ అధ్యక్షుడు అలవాల నాగేశ్వరరావు.ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి ఉపేందర్ మైనారిటీ శాఖ అధ్యక్షుడు షేక్ సైదా నూతన కమిటీ నియమించారు ఈ కార్యక్రమంలో మండల,గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాలుగోన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి యాదవ్



**చింతకాని జూన్ 20 ప్రజాజ్యోతి :**మండలంలోని బస్వాపురం గ్రామంలోని బిళ్ల స్వప్న–వీరభద్రరావు కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు శాశ్వత నివాసం లభిస్తోందని తెలిపారు.ఇల్లు ప్రారంభమైన సందర్భంగా లబ్ధిదారులు బిళ్ల స్వప్న, వీరభద్రరావు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సయ్యద్ ఉస్మాన్,పోలిడి శ్రీకాంత్, కన్నెబోయిన పాండు రంగారావు, మెండే నాగేశ్వరావు, బొడ్డు రత్తయ్య,పోలినీడి వెంకటేశ్వర్లు,అందే సైదులు, దొడ్డ సోంబాబు, రమేష్,వరికూటి వెంకటి,గ్రామ కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు బత్తినేని ట్రస్ట్ చేయూత

- రూ.50 వేలు విలువ గల టీ షర్ట్ లు, డ్రెస్ కోడ్ లు పంపిణీ



**బోనకల్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** మండలం లోని కలకోట డప్పు కళాకారులకు అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో టీషర్టులు, డ్రస్ కోడ్ సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. సుమారు రూ. 50 వేల విలువైన సామాగ్రిని తూము ప్రకాశరావు స్మారక స్థూపం వద్ద ట్రస్ట్ సభ్యురాలు, తెలంగాణ రాష్ట్ర మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ చేతుల మీదుగా చిందు డప్పు దళ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ... జనపద కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. డప్పు కళాకారులు తమ కళతో గ్రామీణ సంస్కృతిని జీవంతగా ఉంచుతున్నారని కొనియాడారు. కళాకారుల సంక్షేమం కోసం బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, భవిష్యత్లో కూడా వారికి అవన రమైన సహాయ సహాకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు యంగల వెంకటమ్మ, శాఖ కార్య దర్శి యంగల పెద్ద రమేష్, కళాకారులు యంగల ముత్తేషు, యంగల చిన్నరాములు, మనోజ్, తోటపల్లి రాజేష్, మాతంగి శ్రీనివానరావు, బలుగూరి మోషే, యంగల ప్రసన్నకుమార్, నారపోగు నారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు 'పీఎస్ఆర్' భరోసా

- 44 కుటుంబాలకు ₹10వేల చొప్పన ఆర్థిక సహాయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో ట్రస్ట్ వితరణ



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మున్సిపాలిటీ పరిధిలో గత నెల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కొండంత అండగా నిలిచింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శనివారం బాధిత కుటుంబాలను నేరుగా కలిసి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 44 కుటుంబాలకు ఒక్కో ఇంటికి ₹ 10,000 చొప్పున నగదును పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న తమను ఆదుకునేందుకు మంత్రి పొంగులేటి, ట్రస్ట్ ప్రతినిధులు ముందుకు రావడంపై బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిశోర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్, కందుకూరి వెంకటనారాయణ, గోనె భుజంగ రెడ్డి, వెంపటి రవి, వీరా రెడ్డి, మహేష్, భద్రకాళి, నూకల రామ్ మోహన్ రెడ్డి, రంజిత్ నాయక్, వెంకట నారాయణ, సాయి, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## మారేష్ మృతికి కూసంపూడి నివాళి



**సత్తుపల్లి జూన్20(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు లో గల గాంధీ నగర్ కు చెందిన వేముల మారేష్ అనారోగ్యంతో శనివారం మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్, 14 వ వార్డు కౌన్సిలర్ కూసంపూడి మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేస్తూ, ధైర్యంగా ఉండాలి అని సలహా ఇచ్చారు.

# విగ్రహ ప్రతిష్టలో నాయకులు





**నెలకొండపల్లి, జూన్ 20 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండల కేంద్రంలోని రాజేశ్వరపురం లో కంఠమామహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో రాష్ట్ర రెవెన్యూ గృహ, నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటల తో కళకళలాడాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, మాజీ సర్పంచ్ , దండా పుల్లయ్య, ఎర్రబోయిన నర్స య్య, గ్రామయువకులు పాల్గొన్నారు.

## టీటీడీ కళ్యాణ మండపంలో భువనేశ్వరి జన్మదిన వేడుకలు



**కల్లూరు, జూన్ 20:** ప్రజా జ్యోతి కల్లూరు మండల పరిధిలో టీటీడీ కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి బర్త్డే సందర్భంగా టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తెలుగుదేశం పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకుడు నారపోగు ప్రసాద్ బాబు మహిళల తో కేక్ కట్టింగ్ చేసి స్వీట్లు మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో మహిళ సోదరీమణుని రుక్మిణి మాట్లాడుతూ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా ఎన్టీఆర్ ఆశయాల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరి జీవితాలనో ప్రభావితం చేసిన నారా భువనేశ్వరి ఒక సమాజ సేవకురాలే కాదు. హెరిటేజ్ సంస్థ ఎండీగా ఒక ప్రతిభవంతురాలైన వ్యాపారవేత్తగా పలుమార్లు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రికి భార్యగా యంగ్ డైనమిక్ లీడర్ ఏపీ మంత్రికి తల్లిగా సక్సెస్ అందిపుచ్చుకున్న నారా భువనేశ్వరి పుట్టిన శనివారం అభిమాన మహిళలు టిటిడి కళ్యాణ మండపం కేక్ కటింగ్ చేసి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు నారపోగు ప్రసాద్ బాబు మహిళలు సునీత, రుక్మిణి, దాసు, రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు

- హాజరైన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి



**చింతకాని జూన్ 20ప్రజాజ్యోతి :** మండలంలోని నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కాసాని తులసమ్మ – తిరుమలి నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి అంబటి వెంకటేశ్వరరావు కలిసి ప్రారంభించారు. గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులను అభినందించి వారికి నూతన వస్త్రాలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ నారగాని దంపతులు అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు గృహ కలను సాకారం చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అంబటి శరత్, నాగులవంచ శ్రీ గజగిరి లక్ష్మి నరసింహస్వామి మరియు కోదండరామి స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, వార్డ్ సభ్యులు కాసాని బాల కుమార్, అనగాని జానకి, నెల్లూరి నరేష్, నెల్లూరి నవీన్, తన్నీరు రామయ్య, చిట్టెమ్మ, వంకాయలపాటి రమణ తదితరులు, పాల్గొన్నారు.

## త్యాగధనురాలు యంగల సత్యవతి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**బోనకల్, జూన్ 20(ప్రజా జ్యోతి):** జీవితాంతం కమ్యూనిస్టు గా బ్రతికి సిపిఐ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన యంగల సత్యవతి త్యాగధనురాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ కొనియాడారు. కలకోట గ్రామంలో యంగల సత్యవతి దశదినకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆ కాలంలో కమ్యూనిస్టుగా బతకాలంటే తమ జీవితాన్ని త్యాగం చేయటానికి సిద్ధపడాలన్నారు. తన భర్త యంగల ఏలేస్ తో కలిసి పార్టీ ప్రతి కార్యక్రమంలో సత్యవతి పాల్గొనేదని ఆయన గుర్తు చేశారు. తూము ప్రకాష్ రావు తోపాటు ఆయన సహచరుడు అయిన యంగల రాములు , బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ కొంగరప్పయ్య ల సారథ్యంలో సాగిన భూ పోరాటంలో సత్యవతి పాల్గొనిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా తను నమ్మిన సిద్ధాంతం, పట్టుకున్న ఎర్రజెండాను విడువ లేదన్నారు. యంగల సత్యవతి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని యువతరానికి ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సత్యవతికి నివాళులర్పించిన వారిలో సిపిఐ ఖమ్మం



జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఏనుగు వెంకటేశ్వరరావు, బెజవాడ రవిబాబు ,ఏనుగు గాంధీ, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు బత్తిని నీరజ, బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, యంగళ వెంకటమ్మ, తోటపల్లి ఆనందరావు, సిపిఐ శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్ బొమ్మినేని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి గద్దల సిరికి సన్మానం

- సన్మానించిన సర్పంచ్ సులోచన దావీదు
- 5 వేల రూపాయలు నగదు బహుమతి
- అందజేసిన రిటైర్డ్ ఏఎస్ఐ కర్లకుంట దావీదు
- సిరి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలి
- ఉప సర్పంచ్ గంగాధరి భూపతి రావు



**బోనకల్, జూన్ 20(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని జానకిపురం గ్రామ పంచాయతీ అభివృధి ప్రణాళికలో బాగంగా గ్రామ సర్పంచ్ సులోచన దావీదు, ఉప సర్పంచ్ భూపతిరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యుల తో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభ అనంతరం టేబుల్ టెన్నిస్ క్రీడలలో పాల్గొంటున్న ఇదే గ్రామానికి చెందిన గద్దల సిరిని శాలువాతో ఘ నంగా సన్మానించారు. క్రీడాకారిణి సిరిని ఉద్దేంచించి సర్పంచ్ కర్లకుంట సు లోచనదావీదు మాట్లాడు తూ... టేబు ల్ టెన్నిస్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సి.యం కప్ క్రీడా పోటిలలో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించిందని సర్పంచ్ అన్నారు. రిటైర్డ్ ఏ ఎస్ ఐ కర్లకుంట దావీదు మాట్లాడుతూ... సిరి క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్స్ తో పాటు ఇంకా అనేక పథకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యి తెలంగాణ రాష్ట్రం నుండి అండర్ -17 బాలికల విభాగంలో కేరళ,తమిళనాడు రాష్ట్రల వేదిక గా జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలలో పాల్గొని తన ప్రతిభను కనబరిచిందని తెలిపారు. జానకీపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో ఆడుచున్నందుకు తన ఆనందాన్ని వ్యక్త పరుస్తూ క్రీడాకారిణి సిరిని మోమెంట్ తో పాటు శాలువా కప్పి తన బహుమతిగా 5 వేల రూపాయలు నగదును ఇచ్చి సత్కరించారు. అంతేకాకుండా క్రీడా రంగంలో రాణించి జానకీపురం గ్రామం నుండి తెలంగాణ రాష్టానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల యందు జాతీయ స్తాయి లో రాణిస్తున్న సిరిని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయసులోనే టేబుల్ టెన్నిస్ క్రీడల్లో రాణించి చక్కటి ప్రతిభను కనబరుస్తున్న సిరిని గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ భూపతిరావు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు అభినందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో రాణించడానికి ఖమ్మం ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇస్తున్న కోచ్ ఓలేటి సాంబమూర్తి కఠోరమైన క్రీడా శిక్షణ, క్రమశిక్షణ సూచనలు,సలహాల వల్లే ఈ స్థాయి కి వెళ్లగలిగిందని సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపాలిటీ కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ



**కల్లూరు, జూన్ 20: ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాలుగో రాష్ట్ర మహాసభలు ఈనెల 23 24 తేదీలలో హైదరాబాదులోని కాటేదాన్ రాజేంద్రనగర్ గ్రేటర్ హైదరాబాద్ లో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మహాసభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యల మీద నిరంతరం ఏఐటిసి నాయకత్వన పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో సుమారుగా 90000 మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ పిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థ దోపిడి వ్యవస్థ దుర్మార్గపు శ్రమ దోపిడీ విధానం రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఫిక్స్డ్ పే కార్మికులకు కార్మికులను పర్మినెంట్ చేయాలని రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000 నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని దిన విధానాన్ని అమలుపరచాలని పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పండుగ మరియు వారాంతపు సెలవుతో కూడిన సెలవులు అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈ రాష్ట్ర మహాసభ లో నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికుల జిల్లా కార్యదర్శి వజేర్మియా కార్మిక సంఘ నాయకులు మణిరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా పై అవగాహన



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా టెంపుల్ సిటీ శ్రీ నందీశ్వరా యోగా సభ్యుల తరపున ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ డి. నాగార్జున మాట్లాడుతూ, నేటి కాలంలో ప్రతి ఒక్కరూ అనేక శారీరక, మానసిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రతిరోజూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవడం వల్ల శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. యోగా ద్వారా జీవితంలోని అన్ని అంశాల మధ్య సమతుల్యత సాధించవచ్చని, ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు ఇది సమగ్ర విధానమని వివరించారు. ప్రజలందరూ ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా సాధనపై అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## పాఠశాలకు ఏడువేలు చేయూత



**వైరా జూన్ 20 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధి లోని రెండో వార్డ్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలకి విద్యార్థుల సౌకర్యార్థం ఆ వార్డు కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీను పాఠశాలకి అవసరమైన నాలుగు బ్లాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. బోర్డుల ఏర్పాటుకు గాను ఏడువేలు సొంతంగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీను మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. విద్య విజ్ఞానంతో పాటు మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కంటికి కనిపించే దేవుళ్లే వైద్యులు

- మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాసరావు





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** కనిపించని భగవంతుడు మనిషికి ప్రాణం పోస్తే కనిపించే దేవుళ్ళు ఆ ప్రాణాల్ని కాపాడుతూ ఉంటారు వాళ్లే వైద్యులని ములుగుమాడు మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు శనివారం గ్రామంలో కీర్తిశేషులు అల్లు పెద్ద పుల్లారావు జ్ఞాపకార్థంగా మధిర ప్రముఖ కంటి వైద్యులు అల్లు రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్యం అనేది ప్రస్తుత కాలంలో సామాన్యులకు అందుబాటులో లేదని సమాజంలో చాలామంది సరైన వైద్యం అందక మృతి చెందుతున్నారని అత్యున్నతమైన వైద్య సేవల కోసం పట్టణాలకు వెళ్లే పని లేకుండా వైద్యులు ఇలా గ్రామస్థాయిలో మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూకంటి, దంత, షుగర్, బీపీ, థైరాయిడ్, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులకు ఉచిత వైద్య సేవలు నిర్వహించామని వైద్య శిబిరంలో కంటి, దంత సంబంధిత సమస్యలు, మధుమేహం (షుగర్), రక్తపోటు (బీపీ), థైరాయిడ్, కీళ్ల నొప్పులు, సాధారణ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి వైద్యుల పర్యవేక్షణలో రోగులకు అవసరమైన రక్త పరీక్షలు చేసి, వ్యాధి తీవ్రతను అంచనా వేసి ప్రతి రోగికి వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా అవసరమైన మందులను ఉచితంగా అందించామని. ఆయన అన్నారు వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం, మందుల వినియోగంపై సూచనలు అందించారు. ఈ వైద్య శిబిరం ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలు నాణ్యమైన వైద్య సేవలను పొందుతూ తమ ఆరోగ్య సమస్యలకు తగిన చికిత్స,అందించారుఈ కార్యక్రమంలోమధిర ప్రముఖ సినిమర్ వైద్యులు కొండలరావు డా జంగం. కీర్తి దంత వైద్య నిపుణులుడా. భరతసింహారావు జనరల్ ఫిజీషిమగడా.శ్రీలేఖ.ఫిజియోథెరపిస్ట్ ఉప సర్పంచ్ మైలవరపు సత్యనారాయణ జిల్లేపల్లి బాబురావు రేలచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నీట్ (యూ జి ) పరీక్ష కేంద్రాల సందర్శించిన వన్ టౌన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేడు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే నీట్ (యూ జి ) -2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాలను ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 7:15 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీస్ అధికారులు పర్యటించారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు.